# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక న్యూస్

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రాంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 మంగళవారం17 డిసెంబర్ 2024

Digital Edition




## అల్లు అర్జున్ గొప్ప మనసు..

## శ్రీతేజ్ కోసం సింగపూర్ నుంచి ఇంజెక్షన్!

ప్రజా గొంతుక డెస్క్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట అందరిని షాక్ కు గురి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడ్డ యువకుడు రేవతి కుమారుడు శ్రీతేజ్ ప్రస్తుతం కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు.శ్రీతేజ్ ఆరోగ్య సంరక్షణ విషయంలో అల్లు అర్జున్‌తో పాటు నిర్మాతలు తమ బాధ్యతగా నిలబడుతున్నారు. ఘటన జరిగిన రోజు నుంచే హాస్పిటల్ ఖర్చులన్నింటిని వారు స్వయంగా భరిస్తున్నారు. అంతేకాదు, భవిష్యత్తులో కూడా శ్రీతేజ్ పూర్తిగా కోలుకునే వరకు వైద్య ఖర్చులన్నీ తాము భరించడానికి సిద్దంగా ఉన్నామని స్పష్టం చేశారు.ఇటీవల వైద్య చికిత్సలో భాగంగా శ్రీతేజ్‌కు అత్యవసరమైన ఇంజెక్షన్ అవసరమయ్యింది. దీనిని సింగపూర్ నుంచి తెప్పించి చికిత్సలో ఎలాంటి ఆటంకం రాకుండా చూసుకున్నారు. అల్లు అర్జున్ పట్ల అభిమానులు, ఇండస్ట్రీ వారు కృతజ్ఞతలు వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్ నుంచి ఇంజెక్షన్ తెప్పించడం ఒక పక్క ఖరీదైన వ్యవహారం అయినప్పటికీ, వారి ప్రాణానికి విలువ ఇస్తూ ఎలాంటి ఖర్చుకు వెనకాడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.అల్లు అర్జున్ తన తరఫున 25 లక్షల రూపాయలను ప్రకటించి, తాను ఎల్లప్పుడూ శ్రీతేజ్ కుటుంబానికి అండగా ఉంటానని ప్రకటించారు. హాస్పిటల్ ఖర్చులు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తాను వెన్నంటే ఉంటానని అల్లు అర్జున్ హామీ ఇచ్చారు. ఈ ఆర్థిక సహాయం వలన శ్రీతేజ్ కుటుంబానికి కొంత ఊరట లభిస్తోంది.



## కొట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదు..

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ తల్లి విగ్రహంపై కాంగ్రెస్ పార్టీ నేత విజయశాంతి వివాదస్పద పోస్ట్ చేశారు. 2007 సంవత్సరంలో మొదటి తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరిగిందని విజయశాంతి తెలిపారు.బడుగు, బలహీన, సబ్బండ వర్గాల తల్లి ప్రతిరూపంగా బీఎస్ రాములు చిత్రీకరించారని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ జరిగిందన్నారు.కానీ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ అధికారికంగా తెలంగాణ తల్లి రూపానికి హోదా, గౌరవం, నిర్దేశ విధానాలు కల్పించలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చిందని కొట్లాడే హక్కు బీఆర్ఎస్ కు లేదని వెల్లడించారు కాంగ్రెస్ పార్టీ నేత విజయశాంతి.బీఆర్ఎస్ వంటి రాజకీయ పార్టీ ఆవిష్కరించిన తెలంగాణ తల్లి రూపం మార్పుపై ఆ పార్టీ కొట్లాడితే%ా%.. ఆ హక్కు వారికి ఎక్కడున్నది? అని తెలిపారు. తల్లి తెలంగాణ విగ్రహ రూపాన్ని బిఆర్ఎస్ మార్చిందని నాటి మన తెలంగాణా ఉద్యమకారులు కూడా కొట్లాడవచ్చు అంటూ పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ నేత విజయశాంతి.

## అసెంబ్లీలోకి వారికి నో ఎంట్రీ...

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ అసెంబ్లీలో పలు ఆంక్షలు విధించారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఇన్నర్ లాబీలోకి మాజీ ప్రజా ప్రతినిధులకు అనుమతిని నిరాకరించారు.మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎంపీలకు ఇన్నర్ లాబీ లోకి అనుమతి లేదంటూ






బోర్డులు ఏర్పాటు చేశారు. అలాగే మీడియాపై కూడా పలు ఆంక్షలు విధించారు. అసెంబ్లీ ప్రాంగణంలో ఎటువంటి వీడియోలు తీయొద్దు అని ఆదేశాలు జారీ చేశారు. కాగా అసెంబ్లీలో ఆంక్షలు పెట్టడంపై మాజీ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసెంబ్లీ చరిత్రలో తొలిసారి మాజీ ప్రజాప్రతినిధులకు ఇన్నర్ లాబీల్లోకి నో ఎంట్రీ బోర్డులు పెట్టారని మండిపడుతున్నారు.






## తెలంగాణలో రేషన్ డీలర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ !

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో రేషన్ డీలర్ పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ మేరకు శాసన మండలిలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన చేశారు.సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు రాబోతున్నట్లు ప్రకటన చేశారు. కులగణన సర్వే ఆధారంగా లబ్దిదారుల ఎంపిక ఉంటుందని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.పెద్ద ఎత్తున పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరుగుతున్నది వాస్తవం అంటూ ఆగ్రహించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినడంలేదు. అందుకే సన్నబియ్యం అందజేయాలని చూస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రేషన్ బియ్యం పంపిణీ, వినియోగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. సివిల్ సప్లై అధికారులు సమగ్ర విచారణ జరిపి అవసరం లేని వారికి కార్డులను తొలగించి, అవసరం ఉన్న వారికి మాత్రమే రేషన్ కార్డులను పంపిణీ చేస్తామన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

## పట్టుకోసం పోటీ!



ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వంలో, కూటమిలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ జోక్యాన్ని తగ్గించేందుకు, ఆయన ప్రమేయాన్ని కట్టడి వేయించేందుకు ఉప ముఖ్యమంత్రి, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కేంద్రంలోని బిజెపి పెద్దల శరణుజొచ్చినట్లు తెలుస్తోంది.పవన్ ఇటీవలి ఢిల్లీ పర్యటన అజెండాలో ఈ అంశమే ప్రధానంగా ఉందని కూటమి పార్టీల్లో చర్చ జరుగుతోంది. కేబినెట్ మంత్రిగా ఉన్న లోకేష్ తతిమ్మా మంత్రులు నిర్వహిస్తున్న శాఖల్లో వేలు పెడుతున్నారని, మంత్రుల కార్యాలయాల్లో సిబ్బందిని నియమించే విషయంలో కూడా తాను చెప్పిన వారినే వేసుకోవాలనే వరకు లోకేష్ జోక్యం వెళ్లిందని పవన్, కొందరు జనసేన ముఖ్య నేతలు అసంతృప్తిగా ఉన్నారు. పవన్ నిర్వహిస్తున్న పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ శాఖలు మినహా తతిమ్మా అన్నింటిలోనూ లోకేష్ తన ముద్ర ఉండాలని ప్రయత్నిస్తున్నారని ఆరటున్నారు. లోకేష్ జోక్యం మితిమీరుతున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు అదుపు చేయడం లేదన్న భావన జనసేన చీఫ్‌లో ఉందని చెబుతున్నారు. దీంతో బిజెపి కేంద్ర పెద్దల సహాయాన్ని కోరినట్లు సమాచారం. కాగా పవన్ అప్పీల్‌పై కేంద్ర బిజెపి పెద్దలు ఆలకించినప్పటికీ ఆచితూచి అడుగేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.



## తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపూర్ శ్రీను నియామకం

భువనగిరి డిసెంబర్ 16. ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేపీసీ భువనగిరి మండల అధ్యక్షులుగా కొండాపురం శ్రీను ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ నన్ను ఉద్యమకారుల జేపీసీ భువనగిరి మండల అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు ఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం పనిచేస్తానని అన్నారు



## గురుకులాల విద్యార్థులకు రుచికరమైన భోజనం అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:

రాష్ట్రవ్యాప్తంగా అన్ని గురుకులాల విద్యార్థులకు రుచికరమైన,శక్తివంతమైన భోజనాన్ని అందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్త కలకొట్ల యాకూబ్ తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో గురుకులాలు సంక్షేమ హాస్టల్లో నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు పేద విద్యార్థిని విద్యార్థులు చదివే గురుకుల హాస్టల్ లో సరైన వసతులు, భోజనం అందించకపోవడంతో విద్యార్థులు ఇబ్బందుల పాలయ్యాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వ%శీ%లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా గురుకులా ల ప్రక్షాళన చేపట్టిందన్నారు విద్యార్థుల పక్షాన వారి తల్లిదండ్రుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు విద్యాశాఖలో భవిష్యత్తులో మరింత అభివృద్ధి జరుగుతుందని కలకోట్ల యాకూబ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



## ఏజేఆర్ ను సన్మానించిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

వలిగొండ డిసెంబర్ 16 ప్రజా గొంతుక.ప్రతినిధి

వలిగొండ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ వలిగొండ కార్యాలయంలోసోమవారం ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డిని ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. అనంతరం కమిటీ సభ్యులను ఏజేఆర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు బాలగోని హనుమంతు గౌడ్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, మీడియా ప్రతినిధి సంగిశెట్టి క్రిస్టఫర్, సభ్యులు సుదర్శన్ బొడిగే సుదర్శన్, కార్యదర్శిదేశపాక కృష్ణస్వామి, .బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, కెసిఆర్ ఫౌండేషన్ సభ్యుడు సాయి, జర్నలిస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి :

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 16 :



మెదక్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు మద్దతు ప్రకటించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి మామిడి సుధాకర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, వారికి మినిమం బేసిక్ ఇవ్వాలని, వారికి ఇన్సూరెన్స్ హెల్త్ సౌకర్యాలు కల్పించాలని, పార్ట్ టైం ఉద్యోగులకు 12 నెలల జీతం ఇవ్వాలని, ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు అన్నారు.

# చలిగాలి.. జాగ్రత్తగా మెలగాలి

రక్షణ చర్యలు తీసుకోకుంటే ముప్పే జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈ ఏడాది చలి తీవ్రత పెరిగి నవంబర్ నుంచే తన ప్రతాపాన్ని చూపెడుతోంది. చలి తీవ్రత పెరుగుతుండడంతో సాయంత్రం నుంచే ప్రజలు ఇళ్లకు చేరుకుంటున్నారు. రాత్రి వేళల్లో ప్రజలుకు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ..బయటకు వేళ్లేందుకు వణికిపోతున్నారు. ఉదయం 9 గంటల వరకు కూడా చలి తీవ్రత తగ్గకపోవడం తో ప్రజలు బయటకు వచ్చే పరిస్థితి లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లే వారు స్వెటర్లు, శాలువాలు ఇతర రక్షణ దుస్తులు ధరించి వెళ్తున్నారు. చలి తీవ్రత పెరుగుతున్నందున జాగ్రత్త చర్యలు తీసుకోకుంటే వ్యాధుల భారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ప్రజలకు పలు సూచనలు తెలియజేస్తున్నాము.రక్తపోటు, జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఆస్తమా, సీఓపీడీ, హైపో థైరాయిడ్, ఎనీమియా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వాళ్లు జాగ్రత్తలు పాటించాలి.శరీరంలో ఉండే కొవ్వు చలి నుంచి మనల్ని రక్షిస్తుంది. ఎక్కువ బరువు ఉన్నవారికి తక్కువ చలి వేస్తుంది. దీనికి కారణం చెడు అలవాట్లు, డిహైడ్రేషన్, రక్త ప్రసరణ తగ్గిపోవడం, రక్తంలో ఎర్ర రక్త కణాలు తగ్గడం చలికాలంలో పాటించాల్సిన జాగ్రత్తలు.. 1.పిల్లలు, వృద్ధులు సూర్యోదయం కంటే ముందు బయటకు రాకూడదు2.చలి నుంచి రక్షణ పొందేందుకు ప్రజలు స్వెటర్లు, హ్యాండ్ గ్లోవ్స్, మాస్కు, సాక్సు ధరించాలి3.కూల్ డ్రింక్స్ తాగకూడదు. ఆహారం, నీరు గోరువెచ్చగా ఉండేలా చూసుకోవాలి.4.ఉదయం, సాయంత్రం గోరు వెచ్చని నీటిని తాగడం వల్ల చలినుంచి కొంత ఉపశమనం కలుగుతుంది.5.గుండె జబ్బులు, శ్వాస సంబంధిత దీర్ఘకాలిక రోగాలు ఉన్నవారు మార్నింగ్ వాకింగ్, జాగింగ్ మానేసి సాయంకాల సమయంలో 6 గంటల లోపు చేస్తే మంచిది.6.ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం తగ్గించాలి.7.చలిమంటలు కాగకూడదు. మంచుకురిసే సమయంలో బయట తిరగొద్దు.8.చర్మం, పెదవులు పగుళ్లకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.9.ఆరోగ్య సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించి సలహాలు, సూచనలు, చికిత్స పొందాలి.10.చలితో చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువ ఇబ్బంది.

## వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులను సన్మానించిన ఏజేఆర్

వలిగొండ డిసెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి



వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వర్కింగ్ జర్నలిస్టుని యూనియన్ కార్యాలయం ప్రారంభించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు పారిశ్రామికవేత్త ఎలిమినేటి జంగారెడ్డి కార్యాలయాన్ని సందర్శించారు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరేలా కృషిచేసే. జర్నలిస్టులను ఆయన అభినందించి శాలువాతో సన్మానించారు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ధనుర్మాస ఉత్సవాలు.

శివంపేట.ప్రజా గొంతుకు న్యూస్, డిసెంబర్ 16:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికిందలాపూర్ గ్రామంలో స్వయంభు వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో సోమవారం నుంచి మొదలైన ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభించారు. నేటి నుంచి ప్రారంభంకానున్న ధనుర్మాసం ఉత్సవాలకు దేవాలయాన్ని ముస్తాబు చేశారు. 700 వందల ఏళ్ల చరిత్ర గల పుణ్యక్షేత్రంలో ప్రతిరోజు ఉదయం,సాయంకాల సమయంలో స్వామివారికి విశేష పూజలు, తిరువప్పాయి పఠనం, పరుష నివేదనం, కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆలయ పూజారి ధనంజయ్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో తెలిపారు.ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.

## కోటి శివ పంచాక్షరి మంత్ర జపం ప్రారంభం.



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్

స్థానిక శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడి జమ్మికుంటలో సోమవారం రోజు ధనుర్మాసంలో మార్గశిర మాసం ఆరుద్ర నక్షత్రం సోమవారం సందర్భంగా అన్నపూర్ణ సేవాసమితి మరియు భవాని భజన మండలి వారి ఆధ్వర్యంలో కోటి శివ పంచాక్షరి మంత్ర జపము అనగా ఓం నమశ్శివాయ అనే జపము ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ ప్రారంభించారు. ఇది లోక కళ్యాణార్థం సోమవారం రోజు నుండి 1.3.2025 వరకు కోటి జపం పూర్తిచేయాలని సంకల్పం మరియు ఇది స్వామివారు మనకు ప్రసాదించిన వరం ఈ కోటి జప కార్యక్రమం ఈ దీక్ష కార్యక్రమాన్ని అందరం కలిసి దిగ్విజయం చేసి రుద్ర హెూమాన్ని అతి వైభవంగా చేసి శ్రీ విశ్వేశ్వర స్వామి కృపా కటాక్షాలు కలగాలని పొందాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. కావున భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా తెలపడం జరిగింది.

## ఏ జే ఆర్ చే నూతన ఎస్ ఆర్ టి పాయింట్ హెూటల్ ప్రారంభం

వలిగొండ డిసెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి


యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మెయిన్ రోడ్డు వెంకటేశ్వర కాలనీ ఎదురుగా నూతనంగా ఎస్ ఆర్ టీ పాయింట్ హెూటల్ ను ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటీ జంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లకు మంచి రుచికరమైన నాణ్యమైన టి ని అందించాలని,ఓనర్లు బూడిద ఉపేందర్,ఎడవెల్లి రాజు హెూటల్ ను కాపాడుకొని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెూటల్ యజమాని కుటుంబ సభ్యులు ఏ జే ఆర్ ఫౌండేషన్ సభ్యులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ ఉద్యోగులు పర్మినెంట్ చేయాలని ఎంపీడీవోకు వినతిపత్రం.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 16 :

మెదక్ జిల్లా. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించాలని, పంచాయితీ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయాలని జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చెయ్యాలని, కేటగిరిల వారిగా వేతనాలను పెంచాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, బకాయి వేతనాల చెల్లింపుల్లో జరుగుతున్న జాప్యం పై చర్యలు తీసుకొని వేతనాల చెల్లింపునకు ప్రభుత్వమే బడ్జెట్ కేటాయించి నేరుగా కార్మికుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చెయ్యాలని ఎంపీ ఓ తిరుపతిరెడ్డికి విజ్ఞప్తి వినతి పత్రం ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్స్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సిఐటియు కార్యదర్శి ఏ మహేందర్ రెడ్డి తోపాటు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.





# అకస్మాత్తుగా ప్రభుత్వ ఆస్పిటల్ తనిఖీ

### డాక్టర్స్ సమయపాలన పాటించట్లేదని ఆగ్రహించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్




చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ సి ఎచ్ సి హాస్పిటల్ సోమవారం నాడు ఉదయం 9: గంటల సమయానికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అకస్మాత్తుగా ఆస్పిటల్ ను తనిఖీ చేశారు.వైద్యం సరిగ్గా అందట్లేదు అని అన్నారు. వైద్యుల మధ్య చిన్న చిన్న తగాదాలతోటి ఎవరికివారు ఇష్టానుసారంగా ఉండడంతో రోగులు ఇబ్బంది పడుతున్నారన్న ఆరోపణలతో హాస్పిటల్ ని సందర్శించడం జరిగినదని అన్నారు.డాక్టర్స్ సమయపాలన పాటించట్లేదని ఆగ్రహించారు. ఏ డాక్టర్ కూడా 9 గంటలకు విధులకు హాజరు కాలేదు, రోగుల దగ్గరికి వెళ్లి వారిని అడిగితే వారి పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నది. రోగులు ఏదైతే ఆరోపిస్తున్నారో ఆ విధంగా సరైన వైద్య సేవలు అందడం లేదు, 200, గ్రామాలకి కూడలిగా మారి వస్తున్న రోగులు, చౌటుప్పల్ ఎచ్ సి హాస్పిటల్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నటువంటి హాస్పిటల్ ప్రతి రోజు 250 నుంచి 300 మంది వైద్యం కోసం రావడం జరుగుతున్నది. సమయానికి డాక్టర్స్ ఉండకపోవడంతోటి అభాగ్యులైన రోగులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు.ఇక్కడ పబ్లిక్ దృశ్య రోగుల దృశ్య 100,పడకల హాస్పిటల్ ని నిర్మాణం చేసుకోవడం జరుగుతున్నది 03,04 నెలల్లో హాస్పిటల్ ని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని తెలియజేస్తున్నామని అన్నారు.ఈ పరిస్థితుల్లో ఉన్న హాస్పిటల్లో రోగులకు సమయానికి సేవలు అందకపోవడం బాధాకరమని అన్నారు ఇక్కడ పదిమందికి పైగా వైద్యులు ఉన్నారు ఒకరు కూడా సమయానికి వైద్యం అందించట్లేదురోజు ఇద్దరు ముగ్గురు డాక్టర్లు వస్తున్నారు. 200 నుంచి 300 పైగా రోగులు వస్తుండడంతోటి ఆ ఇద్దరు ముగ్గురు డాక్టర్లు వారికి ఏ విధంగా వైద్యం అందించాలని దిక్కుతోచని స్థితిలో ఉంటున్నారు.శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తో చర్చించి వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఉన్నతాధికాలు తక్షణ మే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, సమన్వయ లోపాలు లేకుండా నివారించాలి. అధికారులలో భిన్నాభిప్రాయం ఉండడం తోటి రోగులకు ఇబ్బంది ఎదురవుతున్నది. ఈ సమస్య సరి చేయకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, కుక్కల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం అడవుల్లో పులి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణలో పులుల సంచారం ఆందోళన కలిగిస్తోంది.తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని రఘునాథపాలెం అడవుల్లో పులి తిరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.పంట పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు భయపడుతున్నారు. పులి పెద్దగా గాండ్రిస్తుందని రైతులు చెబుతున్నారు. దీనిపై అటవీ శాఖను వివరణ కోరగా.పాద ముద్రలు గుర్తించామని పేర్కొన్నారు.అయితే ఆ పాదముద్రలు పులివా కావా అనేది స్పష్టంగా తెలియలేదని తెలిపారు.అటవీ శాఖ అధికారులు పులి కదలికలను గుర్తించే పనిలో పడ్డారు. 15 రోజుల క్రితం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఓ మహిళపై పులి దాడి చేసి ప్రాణాలు తీసింది. కాగజ్‌నగర్ మండల పరిధిలోని బెంగాలీ క్యాంపు ఆరో నెంబర్ విలేజ్ సమీపంలో గన్నారం గ్రామానికి చెందిన లక్ష్మి అనే మహిళ పత్తి ఏరడానికి చేనుకు వెళ్లింది.ఆమె పత్తి ఏరుతున్న సమయంలో వెనక నుంచి పెద్ద పులి వచ్చి దాడి చేసింది.వెంటనే ఆమె కేకలు వేయడంతో పులి అక్కడి నుంచి వెళ్లిపోయింది.ఈ దాడిలో లక్ష్మి తలకు గాయమైంది.వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు.అయితే అప్పటికే లక్ష్మి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. 20 రోజుల క్రితం మంచిర్యాల జిల్లాల్లో రెండు పులులు ప్రవేశించినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో ఒకటి మహారాష్ట్ర అడవిల్లోకి తిరిగి వెళ్లిపోయింది. కానీ మరో పులి మాత్రం ఇక్కడే ఉండిపోయినట్లు తెలిసింది. పులి కదలికలను గుర్తించేందుకు అటవీ శాఖ అధికారులు ట్రాప్ కెమెరాలు అమర్చారు.12 రోజుల క్రితం మంచిర్యాల జిల్లాల బెల్లంపల్లి మండలంలో శివారు అటవీ ప్రాంత గ్రామం చర్లపల్లిలో చిరుతపులి సంచరించింది.

## దేశంలోనే నాల్గవ స్థానం తెలంగాణాలో విజృంభిస్తున్న వ్యాధి!

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



దేశంలో ప్రస్తుతం డయాబెటిస్ డేంజర్ బెల్స్ మోగిస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే. మారుతున్న జీవనశైలి విధానం కారణంగా దేశంలో చాలామంది దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. అలాంటి వాటిలో డయాబెటిస్ ఒకటి. దేశవ్యాప్తంగా డయాబెటిస్ రోగాల సంఖ్య రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో తాజా గణాంకాలు దేశంలో ఏ ఏ రాష్ట్రాలలో అత్యధికంగా డయాబెటిస్ బాధితులు ఉన్నారు అన్న విషయాలను వెల్లడించాయి.ఈ క్రమంలో తెలంగాణా ప్రజలు షాక్ అయ్యే ఒక అధ్యయనం తాజాగా వెల్లడైంది. మధుమేహ బాధితుల సంఖ్య విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలలో నాలుగవ స్థానంలో నిలిచింది అని తాజా అధ్యయనం వెల్లడించింది. మధుమేహ వ్యాధి నిర్ధారణలో స్క్రీనింగ్ చేయించుకున్న వారిలో 14 శాతం మంది తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధుమేహ వ్యాధిగ్రస్తులుగా మారారని, తాజాగా లోక్సభ ప్రవేశపెట్టిన నివేదికలో వెల్లడైంది.అత్యధికంగా తమిళనాడు రాష్ట్రంలో 80.90 లక్షల మంది రోగులు మధుమేహ వ్యాధిగ్రస్తులుగా నివేదించగా, మహారాష్ట్రలో 40 లక్షల మంది కి పైగా మదిమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారు. ఆ తర్వాత స్థానంలో కర్ణాటక రాష్ట్రంలో 28 లక్షల మంది మధుమేహరోగులు ఉన్నట్టు తేలింది. ఇక తెలంగాణ రాష్ట్రంలో ఈ సంవత్సరం నవంబర్ వరకు 24. 5 లక్షల మంది మధుమేహ వ్యాధిగ్రస్తులను గుర్తించి చికిత్స అందిస్తున్నట్టు తేలింది. ఇలా దేశంలో తెలంగాణా నాలుగవ స్థానంలో ఉంది.తెలంగాణ జనాభాలో దాదాపు 40 శాతం మంది హైదరాబాద్ నగరంలోనూ ఆ చుట్టుపక్కల ప్రాంతాలలోనూ నివసిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ లోనే అధిక సంఖ్యలో మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్టుగా తేలింది.

## రెండవ రోజు గ్రూప్ - పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సీపీ.

జవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు. ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-%××% పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయి అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల, పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగిందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుందని,ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం, అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మఇల్లుమంజూరు చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం కమిటి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం లో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా ఇన్చార్జ్ తడికల శివకుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టి పేద ప్రజలకు ఇవ్వడంలో గత టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు అందులో భాగంగానే భద్రాచలం పట్టణంలో నిర్మించాల్సిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు సగానికి పైగా నిర్మాణం పూర్తి చేయలేదని పూర్తి చేసి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైనటువంటి వారిని గుర్తించి పంపిణీ చేయలేదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ కూడా ఈ సమస్య ఇలాగే ఉందని ప్రజా ప్రభుత్వ మని చెప్పుకుంటున్న కాంగ్రెస్కు ఈ సమస్య ఎందుకు కనబడడం లేదని అన్నారు తక్షణమే నిర్మాణంలో ఆగిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించాలని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లని తక్షణమే అర్హులైన నిరుపేదలను గుర్తించి పంపిణీ చేయాలని అన్నారు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా జరగాలని రాజకీయాలకు అతీతంగా పైరవీలకు అతీతంగా లబ్ధిదారులను అర్హులను గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్,పార్టీ నియోజక వర్గ ఉపాధ్యక్షులు కుమ్మరి రాంబాబు.పార్టీ నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ.పార్టీ చర్ల మండల అధ్యక్షులు చల్లగుండ్ల సతీష్ చౌదరి.పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు పాయం ప్రసాద్.పార్టీ సీనియర్ నాయకులు జనగాం కేశవ్.తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీసుధీర్ రాంనాధ్ కేకన్

ప్రజా గొంతుక /మహబూబాబాద్/ డిసెంబర్/ 16 జిల్లాలో 21 కేంద్రాల్లో ప్రశాంత వాతావరణంలో ముగిసిన గ్రూప్-%××% పరీక్ష. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది సెక్షన్163 (144సెక్షన్)అమలు.






గ్రూప్ - 2 రాత పరీక్షలకు సంబంధించి మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పరీక్షా కేంద్రాలను జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ గారు పరిశీలించారు. పరీక్ష సరళిని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు పరిశీలించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మరియు పాఠశాల, ఫతిమా హై స్కూల్ తదితర పరీక్ష కేంద్రాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పోలీసు అధికారులు, సిబ్బంది అందరు బాధ్యతగా పని చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష పత్రాలు స్ట్రాంగ్ రూముకు చేరే వరకు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ గారు సూచించారు ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లాలో మొత్తం 21 పరీక్ష కేంద్రాలు స్కూలు, కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని ఎస్పీ గారు తెలిపారు.

## ప్రశాంతంగా డబల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ అసోసియేషన్ ఎన్నికలు.

-అధ్యక్షునిగా ఆంజనేయులు... -ప్రధాన కార్యదర్శిగా శివకుమార్...

పటాన్ చెరువు డిసెంబర్ 16 ( ప్రజా గొంతుక )



పటాన్ చెరువు నియోజకవర్గం పరిధి 2 బి హెచ్ కె డిగ్నిటీ హౌసింగ్, కొల్లూరు సెక్టార్ 1అసోసియేషన్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా తెల్లాపూర్ మునిసిపాలిటీ కొల్లూరు ఫేస్ 2, 2 బి హెచ్ కే హౌసింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో భాగంగా అధ్యక్షులుగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా శివకుమార్, కోశాధికారిగా అఖిల్ ఎన్నికయ్యారు. అనంతరం ఆంజనేయులు శివకుమార్ లు మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికై ఎల్లవేళలా కృషి చేస్తామని తమపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంతోష్, నాగరాజు, లక్ష్మీపతి, రమేష్, గౌస్, రామలింగారెడ్డి, ఎ గంగాధర్, అరుణ్, సాయి, కె ఈ రాణి, ఇబ్రహీం, ప్రవీణ్, ఖలీం, రాజ్ కుమార్, ఫరీద్, అయూబ్ ఖాన్, శ్రీనివాస్, వినయ్ కుమార్, జహంగీర్, జహీర్, నిషా తదితరులు పాల్గొన్నారు.



# పత్తిపాక గ్రామంలో అయ్యప్ప స్వామి పడిపూజ

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట డిసెంబర్ 16

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో బూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య గత కొన్ని సంవత్సరాలుగా అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా అతని ఇంటి వద్ద అయ్యప్ప స్వామి నారికేలి పూజ (పడిపూజ) నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతోనే మనసు ప్రశాంతత స్వామి వారు ప్రజలను పాడిపంటలు బాగాపండి సుఖ సంతోషాలతో ఉండాలని అష్టైశ్వర్యాలు కలగాలని అయ్యప్ప స్వామి వారు ప్రజలందరిని దీవించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకృష్ణ, వనము దేవ రాజ్, ఎర్ర రాకేష్ రెడ్డి తదితరులున్నారు.

# ఎమ్మెల్యే ఆదేశాలకు రోడ్డును పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు





## ప్రజా గొంతుక పెబ్బేరు

తేదీ 16/12/2004 2 వ.వార్డు పెబ్బేరు మున్సిపాలిటీలో నిన్న సాయంత్రం పెబ్బేరు రోడ్డు విస్తరణ పనుల పరిశీలన, ఎమ్మెల్యే తూ డి మేఘా రెడ్డి స్థానిక కౌన్సిలర్ అక్కమ్మ, విజ్ఞాపన మేరకు జూనియర్ కాలేజ్ రోడ్డు పూర్తిగా ' శిథిల వ్యవస్థలో ఉందని, వార్డు ప్రజలతో పాటు, జూనియర్ డిగ్రీ కళాశాలకు వెళ్లి విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని, తెలపగా తక్షణమే ఎమ్మెల్యే రోడ్డు నిర్మాణం. పనులు తక్షణమే చేపట్టాలని కాంగ్రెస్ నాయకులను, ఆదేశించారు. ఎమ్మెల్యే గారు సూచనల మేరకు స్థానిక నేతలు రోడ్డును పరిశీలించి, పనులు ప్రారంభిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్ అక్కమ్మ మండల మండల అధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గంధం రా...


# నామినేటెడ్ పదవి బీసీ నాయకునికి ఇవ్వాలి

బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన అడుప మహేష్ కు బీసీ లో భాగంగా నామినేటెడ్ పదవుల్లో భాగంగా బీసీ నాయకుడైన అడుప మహేష్ కు వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఇవ్వాలని తెలంగాణ బీసీ బహుజన రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుండి కాంగ్రెస్ పార్టీలో కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం తన కుటుంబ పనుల సైతం పక్కన పెట్టి పార్టీ నా కన్నతల్లి అని ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేశారు రాష్ట్ర జిల్లా పార్టీ చేపట్టిన అనేక కార్యక్రమాలలో పాల్గొంటు అలాగే ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల స్థానిక సమస్యలను తెలుసుకొని తనకు వీలైనంత వరకు కృషి చేస్తున్న అడుప మహేష్ కు బడుగు బలహీన వర్గాల నాయకులు వర్ధన్నపేట శాసనసభ్యులు కె. ఆర్ నాగరాజు జిల్లా నామినేటెడ్ పదవుల్లో భాగంగా బీసీ నాయకుడు మహేష్ కు నామినేటెడ్ పదవిలో అవకాశం కల్పించాలని బీసీ సంఘం నుండి కోరడం జరిగింది.






# రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ ని ఆకస్మిక తనిఖీ చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు.

సోమవారం కేర్ టేకర్ ని సస్పెండ్ చేయడం జరిగింది.

భువనగిరి డిసెంబర్ 16 ప్రజా గొంతుక ప్రతినిధి

భువనగిరి జిల్లా కేంద్రంలో రెసిడెన్షియల్ స్కూల్ హాస్టలు.ను. ఆకస్మిక తనిఖీ చేసి.ప్రిన్సిపాల్ కి షోకాజ్ నోటీసు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారుమధ్యాహ్నపు భోజనం లో కొత్త మెనూ పాటించడం లేదని విద్యార్థులకి పెట్టే గుడ్లు సరిగా లేకపోవడం,విద్యార్థుల చేత పనిచేయించడం ,పెరుగు కు బదులు మజ్జిగ సరఫరా చేయడం,డైనింగ్ హాల్ లో కొత్త మెనూ బోర్డు ఏర్పాటు చేయకపోవడం,డైనింగ్ హాల్ శుభ్రం లేకపోవడం తో కేర్ టేకర్ రమేష్ ని సస్పెన్షన్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు డిసెంబర్ 16 సోమవారం. పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు, ఎంపీపీ స్టేట్ కో ఆడినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి సీఎంఆర్ఎఫ్ 18 మందికి. 498000/- రూ. చెక్కులు పంపిణీ చేశారు. బాధితులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక. పెద్ద మొత్తంలో ఎంఆర్ఎఫ్ చెక్కులు ఇంటికి పెద్ద కొడుకు లాగా, సహాయపడుతుందని. బాధితులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కార్వాకుల వెంకటరమణ యాదవ్, నాయకులు రాంపురం సహదేవుడు, వీరస్వామి, జయసింహారెడ్డి విజయ్ గౌడు హరికుమార్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.


# ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-2 పరీక్షలు... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సోమవారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్ 2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4349 మంది హాజరు కాగా, 4669 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం పరీక్షకు 4346 మంది అభ్యర్థులు హజరు కాగా, 4672 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించండి.. .జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

ప్రజాగొంతుక. ప్రతినిధి. కామారెడ్డి. 16.12.24.కరుణాకర్.







ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ జీ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అంగన్ వాడీ భవనాలు, తదితర సమస్యలపై అర్జీలను దరఖాస్తు దారులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల పై సమీక్షిస్తూ, ఆయా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగులో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగవంతం చేయాలనీ, మండల అధికారులు సూపర్ చెక్ చేయాలని అన్నారు. అవసరమైన లాగిన్ లు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఇంటింటి సమగ్ర సర్వే ఆన్లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జడ్పీ సీఈవో చందర్, పలు శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుక ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను కలిసిన రాష్ట్ర బీసీ నాయకులు బండారి గంగాధర్.



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 16 :

ప్రశ్నించే గొంతు బీసీ బాంధవుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన మెదక్ జిల్లా బిసి రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్,మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. జనగణలో కులగన చేర్చాలంటూ మరియు నేడు జరగబోయే మెదక్ జిల్లా బీసీ కులల స్థితిగతులపై లోతుగా అధ్యయనం చేస్తూ మేమెంతో మాకంత నినాదంపై జన గణలో కులగన జరపాలని నినాదంపై నిరంతరం శ్రమిస్తున్నటువంటి బీసీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ నాయకుల గెలుపే లక్ష్యంగా, రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బీసీ ముఖ్యమంత్రిని చెయ్యాలన్నదే బిసి సంఘాల నాయకులు, బీసీ నినాదంతో ముందుకు సాగాలని బీసీ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నతో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ మహాసభ బిసి రాష్ట్ర అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్, రజక సంఘం అధ్యక్షులు బిసి నాయకులు సూరారం స్వామి,గౌడ సంఘం అధ్యక్షుడు,శంభుని రాజ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్2.పరీక్ష కేంద్రాన్ని. పరిశీలన చేసిన. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 16.12.24.కరుణాకర్.






కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. గ్రూప్ 2 రెండవ రోజున జరిగిన పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ సోమవారం రోజున తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటుచేసిన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మెడికల్ సేవలు పై చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. తొలుత సి.ఎస్. రూం లో ఏర్పాటుచేసిన సి.సి. కెమరా, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్, కేంద్రంలోని గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.కిష్టయ్య , డిపార్టుమెంటల్ అధికారిణి రజిత, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ జనార్ధన్, తదితరులు ఉన్నారు.

# శిల్పా ఫ్లై ఓవర్ పనుల వేగం పెంచండి : కమీషనర్ ఇలంబర్తి

శేరిలింగంపల్లి ప్రతినిది, డిసెంబర్ 16 (ప్రజాగొంతుక) :





శిల్పా ఫ్లై ఓవర్ రెండో దశ నిర్మాణ పనులను మరింత వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి పేర్కొన్నారు. స్లాబ్‌లు సహా అనుసంధానమైన పనులు జాప్యం లేకుండా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్ నిర్మాణ పనులను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి , ప్రాజెక్టు అధికారులతో కలిసి కమీషనర్ ఇలంబర్తి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల పురోగతితో పాటు సర్వీసు రోడ్డు నిర్మాణం, ఆస్థుల సేకరణ అంశాలను జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి కమీషనర్‌కు వివరించారు. హెచ్ఎండబ్ల్యుఎస్ బ్యాలెన్స్? యుటిలిటీ షిఫ్ట్?కు చర్యలు తీసుకోవాలని సదరు విభాగంతో సమన్వయం చేస్తున్నట్లు, పూర్తి కాగానే సర్వీస్ రోడ్డు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేస్తామని జడ్సీ తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ పియర్స్? క్యాప్, డెక్ స్లాబ్ కాస్టింగ్ నిర్మాణ పనుల వేగం చేయాలని, సర్వీసు రోడ్డు పనులకు ఆటంకంగా ఉన్న ఆస్థుల సేకరణను చేపట్టాలని ఆదేశించారు. గచ్చిబౌలి కూడలిని మరింత విస్తరించటం ద్వారా ట్రాఫిక్ ఫ్రీగా తీర్చిదిద్దాలన్నారు. రహదారి విస్తరణలో అడ్డుగా ఉన్న కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని కమీషనర్ స్పష్టం చేసారు. అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనులను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు సీఈ దేవానంద్, డీసీ ముకుందారెడ్డి, సీపీ శ్యాంకుమార్, రోడ్ వైడనింగ్ అధికారి రవీందర్, ఏసీపీ వెంకటరమణ,ఈఈ మల్లిఖార్జున్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అయాన్స్ భార్గవ్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం 7 ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజుఅనంతరం చైర్మన్ మాట్లాడుతూ..రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చన్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జ్ పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, కౌన్సిలర్ ఎండి బాబా షరీఫ్, కొయ్యడ సైదులు, షాదిఖాన చైర్మన్ ఎండి కరీం, మాజీ సర్పంచి పాశం సంజయ్ బాబు, కంచరకుంట్ల రాంరెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



డిసెంబర్ 21 2024 మధ్యాహ్నం 12 గంటల నుండి సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులోతెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర%అ% సదస్సు రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్ తెలియజేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఈ క్రింది విన్నపాన్ని తెలియజేస్తూ.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని బత్తిని రవీందర్ అన్నారు. అర్హులైన కళాకారులకు నెలకి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని,సాంస్కృతిక సారదులుగా 1000 మంది అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలి. ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు కేటాయించాలి. కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డును అందజేయాలి. ఇవి ప్రభుత్వం ముందు ఉంచి సాధించుకోవాల్సిన అంశాలు. వీటి సాధనకు అందరం కళాకారుల కవాతు నిర్వహిద్దాం.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి లు కళాకారుల రాష్ట్ర సదస్సులో విజయవంతం చేయమని పిలుపునిచ్చారని ఇందుకు రాష్ట్ర కమిటీ మొత్తం పనిచేస్తున్నదని అన్నారు.రాష్ట్రం నలుమూల నుండి కళాకారులను హైదరాబాద్ కు కదిలించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించి ఉద్యమ కారులంతా ప్రయత్నాలు చేస్తున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లాల నుండి అధిక సంఖ్యలో కళాకారులు, కళారూపాలు ప్రదర్శించే విధంగా మనం చూడాలి.ఇప్పటికే వలిగొండలో మనవాళ్ళు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అదేవిదంగా రేపు అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులతో సమావేశం ఉన్నది. జిల్లా స్థాయి సమావేశం ఈసారి వలిగొండలోనే నిర్వహించడానికి మన జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య కలిసి మధ్యాహ్నం ఒంటిగంటకు నిర్ణయించినారు.వివిధ స్థాయిల కమిటీ సభ్యులందరూ సకాలంలో చేరుకొని సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు.జిల్లా సమావేశం తేదీ 17.12.24,సమావేశం మధ్యాహ్నం 1- 00 గం౹౹లకు నిర్వహించడం జరుగుతుందని బత్తిని రవీందర్ అన్నారు.

# రెండవ రోజు గ్రూప్ -2 పరీక్ష కేంద్రాలను పరిశీలించిన..

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజిజవాబు పత్రాల తరలింపు వరకు పోలీసు బందోబస్తు కొనసాగింపు...
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి



రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్న గ్రూప్-%××% పరీక్షలు కమీషనరేట్ పరిధిలో మెదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయి అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కమీషనరేట్ పరిధి లో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్., ఐజి తెలిపారు. రెండవ రోజు పెద్దపల్లి పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పలు పరీక్ష కేంద్రాలను సీపీ స్వయంగా పరిశీలించి అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల లోపల మరియు పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి సెంటర్ వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411 మంది పోలీస్ సిబ్బంది మరియు ఇన్స్పెక్టర్, పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద, రూట్స్ లలో, పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం మరియు అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బంది తో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్., పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్, తదితరులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# నిక్షయ్ శిబిరమును ఆకస్మికంగా సందర్శించిన

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా.అన్నా ప్రసన్న కుమారి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



బసంత నగర్ లోని వడ్డెర కాలనీలో సోమవారం నిర్వహించుచున్న నిక్షయ్ శిబిరమును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డా.అన్నా ప్రసన్న కుమారి ఆకస్మికంగా సందర్శించారు. క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించు చున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట, ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వము క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు, క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపం గలవారు, మధుమేహం కలవారు, హెచ్ ఐ వి సోకిన వారు మరియు 60 సంవత్సరముల వయసు పడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలి అని అన్నారు.వడ్డెర కాలనీ, బసంత నగర్ లో నిర్వహించిన శిబిరం నందు (37) తెమడ పరీక్షలు , అప్పన్నపేట యందు (19) తెమడ పరీక్షలు సేకరించారు. వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ డయాగ్నోసిస్ కేంద్రము కు పంపించారు . అప్పన్నపేట యందు జరిగిన నిక్షయ్ శిబిరమును టి. బి (పో (గాం అధికారి డాక్టర్ కే. వి . సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

# చిన్నారులను అబ్బుర పరిచేలా కార్వీ బేబీ ఫోటో స్టూడియో

సూర్యాపేట జిల్లా కేంద్రంలో అత్యధిక టెక్నాలజీతో ఏర్పాటు చేయడం అభినందనీయంసూర్యాపేట జిల్లా, పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలికార్వీ బేబీ ఫోటో స్టూడియోను ప్రారంభించిన ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



చిన్నారులను అబ్బురపరిచి ఆకట్టుకునేలా సూర్యాపేట జిల్లా కేంద్ర నడిబొడ్డున మెడికల్ కళాశాల ఎదుట అత్యాధునిక టెక్నాలజీతో కార్వీ బేబీ ఫోటో స్టూడియోను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఎదుట ఫోటోగ్రాఫర్ కోడం రంజిత్ కుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్వీ బేబీ ఫోటో స్టూడియోను ఆయన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్యతో కలిసి సోమవారం ప్రారంభించి మాట్లాడారు. సాధారణంగా చిన్నారులు ఫోటోలు దిగాలంటే తల్లిదండ్రులను ఫోటోగ్రాఫర్ ను ఎంతో ఇబ్బంది పెడతారని అలాంటి చిన్నారులను దృష్టిలో ఉంచుకొని వారికి నచ్చే విధంగా కొన్ని సెట్టింగ్స్ ఏర్పాటు చేసి బేబీ ఫోటో స్టూడియోను నెలకొల్పడం జరిగిందన్నారు. చిన్నారుల మొదటి పుట్టినరోజు కావచ్చు మరే ఇతర శుభకార్యమైన ఫోటోలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇక్కడ రకరకాల సెట్టింగ్స్ తో పాటు రకరకాల డ్రస్సులతో అందమైన చిన్నారుల ఫోటోలు దిగే అవకాశం ఉందంటున్నారు.సూర్యాపేట ప్రాంతవాసులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రో. రంజిత్ కుమార్, జిల్లా అధ్యక్షులు కూకుట్ల లాలయ్య, సూర్యాపేట పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్, ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్, కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్స్ కొచ్చర్ల రవి, నజీర్, సాయి రెడ్డి, పాషా, జానీ, రాము, నగేష్, వెంకట్, సురేష్, వారణాసి రమేష్, సైదులు, శేఖర్, హరి, జగదీష్, సంతోష్ రెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిరెడ్డి గోపాల్ గురుస్వామి 18 వ శబరిమల యాత్ర

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్





శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ కార్యక్రమం బొబ్బిళ్ళ మురళీ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ పురపాలక పరిధిలోని పెద్దిరెడ్డి గోపాల్ గురుస్వామి 18వ శబరిమల యాత్ర సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు శ్రీ మహాగణపతి శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి అభిషేకములు అష్టోత్తరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మురళి గురుస్వామి మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా శబరిమలకు వెళ్తూ అయ్యప్ప దీక్ష నియమాలు పాటిస్తూ అష్టాదశ సోపానం ఎక్కుతున్నటువంటి గురుస్వాములు తమలో ఉన్న చెడుని ప్రక్షాళన చేసుకోవాల్సిన అవసరం ఉంది 18 సంవత్సరాలు ఒక భక్తుడు మాల ధరించి ఇరుముడి దాల్చి 18 మెట్లు ఎక్కుతున్న ప్రతిభక్తులు కూడా తమలో ఉన్న అరిషడ్ వర్గాలను త్యాదించాల్సిన అవసరం ఉన్నదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు తూర్పాటి శంకర్ గురుస్వామి, ఉప్పు ఆంజనేయులు గురు స్వామి అంతటి రాము గౌడ్ గురు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి గురు స్వామి, ఎలుగుబెల్లి అనిల్ గురు స్వామి, గుత్తికొండ సుధీర్ గురుస్వామి, దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి గారు, లక్కారం గురుస్వాములు గుండెబోయిన ఆంజనేయులు గురు స్వామి గుండెబోయిన వెంకటేష్ గురు స్వామి, సుక్క సుదర్శన్ స్వామి నాగరాజు స్వామి, రాజు రెడ్డి గురుస్వామి, దయాకర్ రెడ్డి స్వామి, సామ్రాట్ స్వామి, బొంగు బాబు స్వామి, రాజేష్ స్వామి, అప్పాడి శ్రీను స్వామి, గోష్క రాజేంద్ర గురు స్వామి, పందుల స్వామి గురు స్వామి, మునుకుంట్ల రమేష్ గౌడ్ గురు స్వామి, పోలు దాసు నాగేష్ గురుస్వామి, తదితర వందలాది అయ్యప్ప స్వాములు,మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# సమాచార పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట డిసెంబర్ 16

సమాచార పరిరక్షణ కమిటీ వరంగల్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ గారితో ఫోన్ లో సంభాషించి జిల్లా అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శి సమీక్షంలో చర్చ సారాంశం చేయడం జరిగింది సారాంశంలో ముఖ్య ఉద్దేశం 25 సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కోసం మరియు నూతన మండలాల ఎన్నికల విషయం మరియు హైకోర్టు సుప్రీంకోర్టు సమాచార పరిరక్షణ కమిటీ వేసిన లేఖలు అనుకూలంగా వచ్చిన లేఖల విషయం గురించి కిందిస్థాయి అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకుంటూ తప్పుడు దువ సమాచారం అందిస్తున్న వారిపై సెక్షన్ నెంబర్లను అనుసరించి వారిపై పోలీస్ కంప్లైంట్ పెట్టాలని నిర్ణయం కమిటీ జిల్లా అధ్యక్షులు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి వరంగల్ ఇన్చార్జ్ పూర్ణ కుమార్ వరంగల్ యూత్ కన్వీనర్ సాదా బోయిన రాజు న్యాయవాది మహమ్మద్ అలీ వరంగల్ ఉపాధ్యక్షులు మల్లాడి వీర రెడ్డి అసెంబ్లీ ఇన్చార్జ్ కుస సుదర్శన్ వర్ధన్నపేట ఇంచార్జ్ నాగరాజు చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గూగులోత్ అమ్రు నాయక్ ప్రధాన కార్యదర్శి చిలకలపల్లి రాజుదుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ మండల ఉపాధ్యక్షుడు శివకుమార్ నర్సంపేట మీడియా ఇంచార్జ్ మాదారపు శ్రీనివాస్ నర్సంపేట మండల అధ్యక్షుడు కట్ల మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నూనె అశోక్ పుట్ట సురేష్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ ప్రధాన కార్యదర్శి బానోతు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థినీ, విద్యార్థులకు సేవ చేయడంలోనే నిజమైన ఆనందం ఉంది : ట్రస్ట్ చైర్మన్ ,మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్

చదువుకు పేద ,ధనిక అనే తారతమ్యం లేదు కావున మీరంతా గొప్పగా చదువుకొని మీ తల్లిదండ్రులు కన్న కలలను నిజం చెయ్యాలిబి బి ట్రస్ట్ సెక్రటరీ, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజాగొంతుక) :





మసీదు బండ కొండాపూర్ హై స్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా బట్టలు, నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంలో మా ట్రస్ట్ గత 20 సంవత్సరాలుగా అనేక సేవ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపమని సంతోషిస్తూ మీరంతా బాగా చదువుకొని ఈ సమాజానికి మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు , మీకు విద్య నేర్పిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుతూ,మునుముందు కూడా ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంలోమా ట్రస్టు మీకు అందుబాటులో ఉంటుందని తెలుపుతూ విద్యార్థినీ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఎవరికైనా కంటి సమస్యలు ఉన్నట్లయితే మా యొక్క సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆస్పత్రిలో ఉచితంగా కంటి పరీక్షలు చేయించి అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయిస్తామని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమాదేవి , శ్రీనివాస్ ,సదానంద్ యాదవ్, ఆంజనేయులు సాగర్, శ్రీశైలం,రాజు యాదవ్ ,కుమార్, శ్రీకాంత్, అరుణ్ కుమార్, చంద్రశేఖర్, లక్ష్మణ్, పద్మ మొదలగు వారు పాల్గొన్నారు

## మాతృభూమి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ప్రారంభించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 16 (ప్రజాగొంతుక) :



శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన మాతృభూమి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ను ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో రియల్ ఎస్టేట్ రంగం సక్రమంగా అభివృద్ధి చెందుతూ, నివాసాలు, కార్యాలయాలు, ఇతర వాణిజ్య అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తోంది. నల్లగండ్ల ప్రాంతంలో మాతృభూమి రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభం కావడం స్థానికులకు మరింత ఉపయోగమవుతుంది అన్ని తెలిపారు.మాతృభూమి రియల్ ఎస్టేట్ విశ్వసనీయత, నిబద్ధతతో మరింత మంది కస్టమర్లు నమ్మకాన్ని సంపాదించాలని సూచించారు. విశ్వసనీయమైన సేవలందించే మాతృభూమి సంస్థకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, నల్లగండ్ల హుడా కాలనీ ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, కోశాధికారి దొర బాబు,సీనియర్ నాయకులు శేఖర్, నర్సింగ్,రంగస్వామి, రాజు, మాతృభూమి రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, ప్రముఖులు,నల్లగండ్ల హుడా కాలనీ వాసులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మీయ మిత్రుల అపూర్వ సమ్మేళనం

20 ఏళ్ళ తర్వాత ఆత్మీయ కలయిక సంగారెడ్డి డిసెంబర్16( ప్రజా గొంతుక )



అందోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల – ఆందోలు 2004బి05 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి శివారులోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులందరూ పాల్గొని ఒకరిని ఒకరు కలుసుకుని అలింగనం చేసుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. గత ఇరవై ఏళ్లలో మృతి చెందిన నలుగురు పూర్వ విద్యార్థులను స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించి వారికి నివాళులార్పించారు.ఈ కార్యక్రమానికి సభ అధ్యతన పూర్వ విద్యార్థి సీనియర్ జర్నలిస్ట్ సుగ్రీవుడు ముదిరాజ్ వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులందరు కలిసి ఎవరికి ఏ ఆపద వచ్చిన వారికి ఎల్లప్పుడు ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. నిరుపేద కుటుంబంలో జన్మించి చదువుకోలేని స్తోమత ఉన్న విద్యార్థులను కూడా తాము చేరదీసి వారికి విద్యాబ్యాసం చేయించడంతో పాటు వారిని ఆర్థికంగా ఆదుకుంటామని ఈ సందర్భంగా ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో సాయిబాబా,పడిగల శివ , శేఖర్, అనిల్, గంగారాం, నాగరాజు, నరేందర్, సత్యనారాయణ, విజేందర్, శంకర్ గౌడ్, ఇమామ్ అలీ, సాయి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే, గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని, రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని, గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని, సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన మేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని, ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారుఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జడ్పి సీఈఓ నరేందర్, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుకు సహాయం చేద్దాం


ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 16/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



(రామవరం )షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్. దానాలన్నింటిలో కెల్లా విద్యాదానం మిన్న అని జమాతే ఇస్లామి హింద్ రుద్రం పూర్, రామవరం శాఖా అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.కొత్త గూడెం లోని స్థానిక కూలీ లైన్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల సందర్భంగా వారికి జమాతే ఇస్లామి హింద్ తరుపున నెల రోజులకు సరిపడా అల్పాహారం అందచేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువే సమాజం అభివృద్ధికి మూలం అని, అలాంటి చదువుకు పేదరికం అడ్డు కారాదని సమయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఊరికి , పాఠశాలకు మంచి పేరు తేవాలని విద్యార్థులను. కోరారు.మనసు ఉన్న మహారాజులు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల అవసరాలు తీర్చడానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు రబ్బానీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాద్యాయులు రామారావు, హరిబాబు ,లాలు స్పందన తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

జిల్లాలోని హాస్టల్స్ మరమ్మత్తు పనులు చేపట్టి 2 నెలలో పూర్తి చేయాలి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





జిల్లాలో ఉన్న ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాల వద్ద ప్రతిపాదించిన మరమ్మత్తు పనులు 2 నెలలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న 13 బీసి,15 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మత్తు పనులు, మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ ఉన్న కాంపౌండ్ వాల్, ఇతర చిన్న చిన్న పనుల ప్రతిపాదనల పై చర్చించిన కలెక్టర్ నిధులు మంజూరు చేస్తామని, పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, జడ్పి సీఈఓ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం

వలిగొండ డిసెంబర్ 16 ప్రజా గొంతుక.ప్రతినిధి



ఈనెల 21 మధ్యాహ్నం 12 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాదులోతెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సు రాష్ట్ర కన్వీనర్ కళాకారుల విభాగం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు యెల్ల పోశెట్టి నాయకత్వాన జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ నేడు మధ్యాహ్నం ఒకటి గంటలకు వలిగొండ.మండల కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం ముఖ్య నాయకుల సన్నాక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పదివేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, అర్హులైన కళాకారులకు నెలకి 25 వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలని ,సాంస్కృతిక సారదులుగా 1000 మంది అర్హులైన వారికి ఉద్యోగాలు కల్పించాలని,ఇందిరమ్మ ఇండ్లలో 10% వాటా ఉద్యమ కళాకారులకు కేటాయించాలని. కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డును అందజేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ గౌరవ డాక్టర్ చీమ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి కళాకారుల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయమని పిలుపునిచ్చియున్నారు. ఈ సన్నాహక సమావేశానికి ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, ,జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ మహిళ అధ్యక్షురాలు గంధ మల్లమ్మ తదితరులు హాజరవుతారని వారు పేర్కొన్నారు.

# గ్లూకోస్ మందులు అమ్మితే చర్యలు.



గోపాల్ పేట్ :- ప్రధమ చికిత్స కేంద్రంలో గ్లూకోజు మందులు డ్రగ్స్ వంటివి అమ్ముతే చర్యలు తీసుకుంటామని జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ రష్మీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. మండల కేంద్రంలో ఉన్న శ్రీ పరిపూర్ణ ప్రధమ చికిత్స కేంద్రాన్ని ఆమె తనకి చేసి గ్లూకోజ్ బాటిల్స్ సంబంధించిన మందు శాంపిల్స్ లను స్వాధీనం చేసుకున్నారు వీటి పై దర్యాప్తు చేపట్టి సంబంధితుల పై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రధమ చికిత్స కేంద్రాలు నడుపుతే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.



# మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా...

శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయలాయనికి 1800 కేజీల బియ్యం పంపిణి

శేరిలింగంపల్లి,ప్రతినిది, డిసెంబర్ 16 (ప్రజాగొంతుక) :

చందానగర్ పరిధిలో పిజెఆర్ ఎంక్లేవ్ లో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్యాన్నదాన కార్యక్రమానికి సోమవారం 1800 కేజీల బియ్యాన్ని మిరియాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మిరియాల ప్రీతం అందజేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ ప్రసాద్ గురు స్వామి సేవలను కొనియాడుతూ ముఖ్యంగా ఆలయ నిర్మాణంలో, స్వామి భక్తులకు దేవాలయంలో సకల సౌకర్యాలు కల్పిస్తూ మరి ముఖ్యంగా ప్రస్తుత కాలంలో హిందువులపై హిందూ దేవాలయాలపై జరుగుతున్న దమనకాండను వివిధ మాధ్యమాల ద్వారా సోషల్ మీడియా ద్వారా ధర్నాల ద్వారా హిందూ సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రసాద్ గురు స్వామి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామ నివాసి బోగ కనకమ్మ తన భర్త భూమయ్య గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎలిగేడు మండలంలో పని చేస్తూ డిసెంబర్ 5 2023 నా మరణించాడని, అతని యొక్క గ్రాచ్యూటీ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదని దాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన బోయిని ఓదెమ్మ తన భర్త జూలై 19, 2023 నాడు మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వాములు ఇరుముడి

ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణంలో సోమవారం రోజు శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి సందర్భంగా ఉదయం. అభిషేకం గణపతి హోమం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 138 మంది. అయ్యప్ప స్వాములు. 41 రోజు మండల కాలం పాటు దీక్ష పూర్తి చేయాలని శబరిమల యాత్ర ఇరుముడితో బయలుదేరారు. కూర్చున్న భక్తులకు అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ప్రారంభ పూజలు




ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో దనుర్మాస%శీ% ప్రారంభం అవుతుందని దేవాలయ చైర్మన్ దాచపల్లి మనోహర్ గుప్త తెలియజేశారు. సోమవారం సాయంత్రం దేవాలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు.మరియు మంగళ వారం ఉదయం 4.30 నిముషాలకు నగర సంకీర్తన ప్రారంభించబడునని . కావున గ్రామమంలోని భక్తులు నగర సంకీర్తన లో పాల్గొని కార్యక్రమం ను విజయవంతం చేసి శ్రీ సితా రామచంద్ర స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో దోనూరు వెంకట్రాంరెడ్డి బొమ్మ రాములు, డబ్బికార్ ఈశ్వర్ వినుకొండ బుషనా చారి, వినుకొండ ఉపేంద్ర చారి పులిగిల్ల బాబుచారి బిట్టు రాము రాచకొండ బిక్షపతి దేవాలయ అర్చకులు భోగ మాధవులు దేవాలయ కమిటీ కార్యవర్గ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ ను కలిసినా కొందుర్గ్ మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహదేవ్ పూర్ రవిందర్ రెడ్డి



ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కొందుర్గ్ మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, బీఆర్ఎస్ యంగ్ లీడర్ మహదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, సోమవారం కలుసుకున్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ పార్టీకి గట్టిగా పనిచేయాలని జడ్పీటీసీ రామకృష్ణ కు సూచించారు. బీఆర్ఎస్ బలంగా ముందుకు సాగుతుందని, భవిష్యత్తు బీఆర్ఎస్ దేనని స్పష్టం చేస్తూ, “మీరు గట్టిగా పోరాడండి, మీకు నేను అండగా ఉంటాను” అని రామకృష్ణకు భరోసా ఇచ్చారు.ఈ సమావేశంలో పార్టీకి అందుతున్న నాయకుల సమగ్ర కృషిని ప్రశంసించిన కేటీఆర్, పార్టీ బలోపేతానికి మరింత సమర్పణభావంతో పనిచేయాలని కోరారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంథం

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





కల్వకుర్తి నియోజకవర్గం, కడ్తాల్ మండలం, అన్మాస్ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్టు మరియు జర్పుల రాధకృష్ణ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.డా. ఉప్పల అఖిల్ బృందం కామినేని హాస్పిటల్ సహకారంతో గ్రామస్థులకు వైద్య సేవలు అందించగా, 255 మంది వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను ఉచితంగా పొందారు.ఈ కార్యక్రమం నిర్వహించినందుకు నిర్వాహకులకు, వైద్య బృందానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్, పిఏ సి చైర్మన్ గంప వెంకటేష్ , కడ్తాల్ మండల మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, వైస్ ఎంపీపీ బావాండ్లపల్లి ఆనంద్, జోగు విరయ్య, కృష్ణయ్య, గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కంబాల రమేష్, ప్రేమ్ కుమార్, శ్రీను, కొప్పు కృష్ణ, పాండు, వగ్గు మహేష్, కృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

# సిపిఐ సభ్యత్వాన్ని ప్రారంభించిన జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 2025 సభ్యత్వాన్ని శంషాబాద్ మండల కేంద్రంలో, కొట్లవల్ గూడాలో రెండు చోట్ల ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి మరియు మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యం వహించారు.ఈ సందర్భంగా, కమ్యూనిస్టు పార్టీ దేశంలో బడుగు, పేదల పక్షాన పోరాడి, ఎర్రజెండా లేకుండా దేశంలో దోపిడీదారుల ఆగడాలు పెరిగిపోతాయని వారు తెలిపారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ, 2024 డిసెంబర్ 26 న 99 సంవత్సరాల వసంతాలను పూర్తి చేసుకొని, 100వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం గొప్ప చరిత్రగా పేర్కొన్నారు.సిపిఐ పార్టీలో సభ్యత్వం తీసుకుని ప్రజా పోరాటాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలయ్య, అన్నెపు ప్రభు, నరేష్ నాయక్, రాము, సురేష్, భాస్కర్, మల్లేష్, సుధాకర్, శ్యామ్, కృష్ణ, సందీప్ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# దుఃఖంలో కూడా నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబ సభ్యులు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల గ్రామ నివాసి బూర సదానందం మృతి చెందగా,. అతని నేత్రాలను దానం చేస్తే ఇద్దరికి చూపును ప్రసాధించవచ్చని, మృతుని కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి అవగాహన కల్పించారు. దీనితో స్పందించిన కుటుంబ సభ్యులు నేత్రదానంకు అంగీకరించగా, భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్విపి టెక్నీషియన్ ప్రదీప్ సేకరణ చేసి హైదరాబాద్ లోని ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి బూర మధురమ్మ, , కూతుర్లు అల్లుండ్లు అమిదాల రమేష్-రాజేశ్వరి,సింగని కళావతి,కుడికాల స్వరూప-కుమార్ ను మరియు సహకరించిన సింగిల్ నర్సింహులు,అమిదాల కిషన్ లను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పృథ్వీరాజ్ ,మండల కార్యదర్శి మల్లేశం,క్యాతంవెంకటేశ్వర్లు.డా” వెంకటేశ్వర్లు.మేర్గు. సారంగం బైరీ.వినోద్ సింగాణి సాయికిరణ్ చీకట్ల మొండ య్య తదితరులు అభినందించారు. మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ శివమారుతి ఆలయంలో జరిగిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి భక్తులతో కలిసి స్వామి పూజలో పాల్గొని భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప పడి పూజ కార్యక్రమం భక్తుల ఆదరణతో వైభవంగా సాగింది.





## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న..

– బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో అయ్యప్పస్వామి దేవాలయం నిర్మిస్తున్న స్థలంలో శ్రీ హరిహర పుత్ర అయ్యప్పస్వామి మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్పస్వామి దివేనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,సుఖసంతోషాలతో, పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో భజన పోటీలు ఘనంగా ముగింపు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి భజన పోటీలు జిల్లా స్థాయి భజన బృందాల మధ్య ఘనంగా నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ గ్రామాల నుంచి భజన బృందాలు పాల్గొని భక్తి మయమైన వాతావరణాన్ని నెలకొల్పాయి.విజేతలు1. ప్రథమ బహుమతి (రూ. 10,116) – తలకొండపల్లి మండలం చంద్రధన శ్రీ సీతారామాంజనేయ భజన మండలి2. ద్వితీయ బహుమతి (రూ. 5,016) – లేమామిడి3. తృతీయ బహుమతి (రూ. 2,016) – మిడ్జిల్ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జిల్లెల్ల పవన్ కుమార్ రెడ్డి విజేతలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. భజన బృందాల భక్తి నిబద్ధతను ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఉత్సవాలను మరింత వైభవంగా నిలిపారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కు సన్మానం



**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**

సూర్యాపేట ఆర్టిఏ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా సతీష్ కుమార్, కె, సంపత్ గౌడ్, బి, విక్రమ్ కుమార్, జి, ఆర్, చరణ్, సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోటి, సతీష్ కుమార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు వల్దాస్ శంకర్, పంతం సైదులు, చిట్యాల యల్లయ్య, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ అందరి మన్ననలు పొందుతూ ఉద్యోగంలో అంచలంచెలుగా ఎదుగుతూ పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.

# గ్రూప్-2 కు 46% హాజరు..

పేపర్-1తో పోలిస్తే పేపర్-2 తేలిక! జనగామలో అధికారుల నిర్లక్ష్యంతో అవకాశం కోల్పోయిన గిరిజన అభ్యర్థిని సెంటర్‌పై తప్పుడు సమాచారంతోనే.. ప్రశాంతంగా ముగిసిన పరీక్షలుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



రాష్ట్రంలో గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం రెండు పేపర్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. పేపర్-1కు 46.75 శాతం, పేపర్-2కు 46.30 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. అధికారులు పలు కేంద్రాల్లో అలస్యంగా వచ్చిన అభ్యర్థులను అనుమతించలేదు. కొన్నిచోట్ల అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా పోలీసులు తమ వాహనంలో తీసుకెళ్లి ఔదార్యం చాటుకున్నారు. జనగామలో ఓ గిరిజన అభ్యర్థినిని ముందు పరీక్షా కేంద్రంలోకి అనుమతించిన అధికారులు.. తర్వాత ఆమెది పక్కన ఉన్న కేంద్రమని గుర్తించడం.. అప్పటికే సమయం దాటిపోవడంతో ఆమె పరీక్ష రాసే అవకాశం కోల్పోయింది. వికారాబాద్‌లో ఓ అభ్యర్థి లోదుస్తుల్లో సెల్‌ఫోన్ పెట్టుకుని వచ్చి పట్టుబడ్డాడు. సంగారెడ్డిలో ఓ కేంద్రంలో సెల్‌ఫోన్లు, లగేజీ భద్రపరచడానికి సిబ్బంది డబ్బులు వసూలు చేయడంతో అభ్యర్థులు వాగ్వాదానికి దిగారు. కాగా, ఉదయం నిర్వహించిన పేపర్-1 జనరల్ స్టడీస్ కొంత కఠినంగా ఉందని అభ్యర్థులు చెబుతున్నారు.ఈ పేపర్‌లో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల విధానాలు, సినీ రంగం, అంతర్జాతీయ అంశాలు, భౌతిక, రసాయన శాస్త్రాలు, రీజనింగ్, ఇంగ్లిషు గ్రామర్ నుంచి ప్రశ్నలు ఇచ్చారు. మధ్యాహ్నం జరిగిన పేపర్-2లో నిజాం నవాబుల కాలం, జోగిని వ్యవస్థ, సికింద్రాబాద్ ఉజ్జయిని ఆలయం, జాతీయ బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ కమిటీలు, రిజర్వేషన్లు, రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్ అధికారాలు, తెలంగాణ జిల్లాలు, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలపై ప్రశ్నలు ఇచ్చారు. పేపర్-1తో పోలిస్తే పేపర్-2 కొంత సులభంగా ఉందంటున్నారు. సోమవారం మరో రెండు పేపర్ల పరీక్షలు జరగనున్నాయి. రాష్ట్రంలో సుమారు 783 గ్రూపు-2 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అధికారులు 1368 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం సూచించారు. హైదరాబాద్ బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. ఫలితాలను త్వరలోనే వెల్లడిస్తామని, గ్రూపు 3 కంటే గ్రూపు 2కు ఎక్కువ మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.లోదుస్తుల్లో సెల్‌ఫోన్‌తో పట్టుబడిన అభ్యర్థివికారాబాద్ జిల్లా లో శ్రీసాయి కాలేజ్ ఆఫ్ డెంటల్ సర్జరీ పరీక్షా కేంద్రంలో ఓ అభ్యర్థి పేపర్-2 పరీక్షకు లోదుస్తుల్లో ఫోల్డెడ్ మొబైల్ పెట్టుకుని వెళ్లాడు. అతని కదలికలపై అనుమానం వచ్చిన చీఫ్ సూపరింటెండెంట్ తనిఖీ చేయడంతో సెల్‌ఫోన్ పట్టుబడింది. అతడిని పోలీసులకు అప్పగించి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, ఇతర అధికారులు చేరుకుని విచారణ నిర్వహించారు. తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థులను లోపలికి అనుమతిస్తున్నా ఈ ఘటన చోటుచేసుకోవడాన్ని ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తున్నారు.సెల్‌ఫోన్‌కు రూ.50, లగేజ్‌కు రూ.100!సంగారెడ్డి శివారులోని ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాల సిబ్బంది లగేజ్ డిపాజిట్‌కు డబ్బులు వసూలు చేయడంతో గ్రూప్ 2 అభ్యర్థులు వాగ్వాదానికి దిగారు. సెల్‌ఫోన్‌కు రూ.50, లగేజీకి రూ.100 నుంచి 200 చొప్పున వసూలు చేసినట్లు అభ్యర్థులు ఆరోపించారు. డబ్బులిస్తేనే లోనికి పంపిస్తామని సిబ్బంది చెప్పడం.. పరీక్ష సమయం దగ్గర పడుతుండడంతో చేసేదేమీ లేకపోయిందన్నారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఈ కేంద్రాన్ని సందర్శించి కళాశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అభ్యర్థుల నుంచి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చేయాలని ఆదేశించారు. ఈ కేంద్రంలో 1,182 మంది అభ్యర్థులు పరీక్షలు రాస్తున్నారు.పోలీసుల ఔదార్యంహైదరాబాద్ లో పోలీసులు మానవతా దృక్పథంతో అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా సాయపడ్డారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఓ అభ్యర్థిని పరీక్షా కేంద్రానికి వెళ్లడానికి కొన్ని నిమిషాలే ఉండడంతో ఆందోళన చెందుతూ స్థానిక దేవి గ్రాండ్ ప్రాంతంలో విధుల్లో ఉన్న ట్రాఫిక్ ఎస్ఐ రవీందర్‌ను వేడుకోవడంతో ఆయన పెట్రోలింగ్ వాహనంలో ఆమెను పరీక్షా కేంద్రం వద్దకు తీసుకెళ్లారు. అలాగే ఇబ్రహీంపట్నంలో బస్సు దిగి ఇబ్బందులు పడుతున్న ఆపరేషన్ అయిన మహిళా అభ్యర్థిని గమనించిన ఏసీపీ కేపీవీ రాజు తన వాహనంలో వినోభా నగర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల పరీక్షా కేంద్రానికి తీసుకెళ్లారు.

## శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో సతీష్ రెడ్డి (లడ్డు) ఘనంగా మహా పడి పూజ

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో, శ్రీ మహేష్ గురు స్వామి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం సతీష్ రెడ్డి (లడ్డు) ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజ నిర్వహించారు.ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తూ, సతీష్ రెడ్డి మహా పడి పూజను ప్రత్యేకంగా నిర్వహించి భక్తుల ఆదరణను అందుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్. గణేష్ గుప్తా, శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అధ్యక్షుడు బండి గోపాల్ యాదవ్, గురు స్వామి తదితరులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్ప స్వామి పాటలు పాడి, భక్తులకు ఉత్సాహం కలిగించారు.ఆర్. గణేష్ గుప్తా, స్వాములతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొని పిటతుల్లాడి, భక్తిశ్రద్ధలతో స్వామి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై, స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.

## లొంగిపోయిన వారికి రివార్డు నగదులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ ఇటీవల జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన 07గురు సభ్యులకు ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పని చేస్తూ ఇటీవల కాలంలో జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయిన ఏడుగురు సభ్యులకు ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఎస్పీ కార్యాలయంలో చెక్కు రూపంలో రివార్డు నగదులను అందజేశారు.రివార్డు నగదు పొందిన సభ్యుల వివరాలు

1. పోడియం మంగు అలియాస్ దేవేందర్,24%ఎతీం%, తుమ్రేల్ గ్రామం, పామేడు పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా నకు 4,00,000/- రూపాయలు
2. మడకం అడిమె అలియాస్ అనూష,23%ఎతీం%, కొరకట్పాడు గ్రామం,చర్ల మండలం 4,00,000/- రూపాయలు
3. కోరం సోమయ్య అలియాస్ సోమ, 20%ఎతీం%, గొల్ల గుప్ప గ్రామం,ఎటపాక, అల్లూరి సీతారామరాజు జిల్లా,ఆంధ్రప్రదేశ్. 1,00,000/-(లక్ష రూపాయలు)
4. సొడ్డి పొజ్జి అలియాస్ చిలుక, 25%ఎతీం%, డోకుపాడు గ్రామం, కిష్టారం పిఎస్,సుకుమా జిల్లా 4,00,000/- రూపాయలు
5. మడివి సోమిడి అలియాస్ రమ్య, 22%ఎతీం%, డోకుపాడు గ్రామం కిష్టారం పిఎస్,సుకుమా జిల్లా 4,00,000/- రూపాయలు
6. మడకం ఇడుమయ్య అలియాస్ మహేష్, 22%ఎతీం%, అడవిరామారం గ్రామం ఆళ్లపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 1,00,000/-(లక్ష రూపాయలు)
7. వ్యక్తి లక్ష్మయ్య అలియాస్ కల్లు 22%ఎతీం%, కిష్టారంపాడు గ్రామం,చర్ల మండలం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 1,00,000/-(లక్ష రూపాయలు)ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీలో పనిచేస్తూ 2023-2024 సంవత్సరాల కాలంలో లొంగిపోయిన 26 మంది సభ్యులకు తెలంగాణ ప్రభుత్వం నుండి మంజూరైన రివార్డు నగదులను వారి పునరావాసం కోసం అందజేయడం జరిగిందని తెలియజేసారు.